క్లుప్తంగా

పోలీస్ అమరులకు నివాళి



అశ్వారావుపేటరూరల్: కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

అశ్వారావుపేటరూరల్: పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి అశ్వారావుపేట పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద విధి నిర్వహణలో అమరులైన పోలీసుల చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా రింగ్‌రోడ్డు సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ కరుణాకర్, ఎస్సైలు యయాతి రాజు, సాయికిషోర్ రెడ్డి, శివరామకృష్ణ, పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ బాధ్యులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ సేవ నిర్వాహకులతో సమావేశం



సమావేశమైన తహసీల్దార్ అశోక్‌కుమార్

దుమ్ముగూడెం: మండల తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని మీసేవ నిర్వాహకులతో తహసీల్దార్ అశోక్‌కుమార్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఫీజులు తీసుకోవాలని, ప్రజల సౌకార్యార్థం మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆపరేటర్లు సర్టిఫికెట్‌లను సరైన ఫార్మట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు కల్లూరి వెంకటేశ్వరావు, నరసింహారావు, మీ సేవ నిర్వాహకులు బాలాజీ, డేవిడ్, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

ఆయుర్వేద మందులు పంపిణీ

గుండాల: జ్వరం వచ్చి కోలుకున్నాక ఒంటి నొప్పులతో బాధపడుతున్న వారికి గుండాలలో సోమవారం ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజమౌళి, ప్రభుత్వ వైద్యాధికారి మనీష్‌రెడ్డి, వాసవీ క్లబ్ గ్రీన్‌ఫీల్డ్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇటీవల 800మందికి మందులు పంపిణీ చేయగా, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తితో ఇంకొందరికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, మానాల శ్రావణ్, మానాల ప్రణీత్, మానాల సతీష్‌తో పాటు గౌరిశెట్టి సత్యనారాయణ, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, అయిత శ్రీశైలం, అయిత పూజిత, నాగమల్లయ్య, తాటిపల్లి సత్యం, మానాల ఉపేందర్, గోలి కిరణ్, బత్తిని సాయన్న, గడ్డం లాలయ్య పాల్గొన్నారు.

జీవో 29ను రద్దు చేయాలి

అశ్వారావుపేటరూరల్: రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ఉద్దేశాన్ని దెబ్బతీస్తున్న జీవో నంబరు 29ను తక్షణమే రద్దు చేయాలని మండల ఉపాధ్యాయ ఐక్య వేదిక బాధ్యులు కోరారు. సోమవారం అశ్వారావుపేటలో జరిగిన ఆ సంఘం సమావేశంలో బాధ్యులు మాట్లాడుతూ.. ఉన్నత వర్గాల్లోని పేదలకు రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వాలు జీవో నంబర్ 29 ద్వారా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చారని, దీనివల్ల రిజర్వేషన్ లక్ష్యం నీరుగారుతోందని అన్నారు. జీవో నంబరు 3ను పునరుద్ధరించాలని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు హలావత్ హరిబాబు, నారం శ్రీను, భూక్యా రాజు, భూక్యా మల్లేష్ నాయక్, మలోతు రామారావు, శోభన్ పాల్గొన్నారు.

మెరుగైన బోధన అందించాలి

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన బోధన అందించాలని స్థానిక ఎంఈఓ ప్రసాదరావు అన్నారు. సోమవారం మండలంలోని కొత్త మామిళ్లవారిగూడెం కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రికార్డులను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి, టీచర్లకు సూచనలు చేశారు. అనంతరం మామిళ్లవారిగూడెం పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించారు.


సైబర్ మోసం.. సరికొత్త రూపం

- ఏపీకే ఫైళ్లు పంపి మస్కా
- డేటాను తస్కరిస్తున్న కేటుగాళ్లు
- జిల్లాలో వెలుగుచూస్తున్న కొత్త కేసులు

తలుపులు బద్దలు కొట్టాల్సిన పని లేదు. గోడలకు కన్నం వేయాల్సిన అవసరం లేదు. సీసీ ఫుటేజీ భయం లేదు. కాలు బయట పెట్ట కుండానే కావల్సినంత దోచుకునే వెసులుబాటు.. కాస్త కంప్యూటర్ పరిజ్ఞానం, మాటలతో బురిడీ కొట్టించే నైపుణ్యమే పెట్టుబడి. ఇవే సైబర్ నేరగాళ్లకు అస్త్రాలు.

భద్రాచలంఅర్బన్: సైబర్ నేరగాళ్లు రోజుకో తరహాలో రెచ్చిపోతున్నారు. మొన్నటి వరకూ డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు చోరీ చేసి, ఖాతాదారుల ప్రమేయం లేకుండానే డబ్బులు కాజేశారు. పిన్ నంబర్ కొట్టేసి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు కాజేయడం, ఫోన్ సిమ్ కార్డును స్వాప్ చేసి మన ఫోను అందాల్సిన సమాచారాన్ని వారు తీసుకుని డబ్బు కొల్లగొట్టేయడం చేసేవారు. ఈ నేరగాళ్లు ఇప్పుడు రూటు మార్చారు. సరికొత్త పంథాలో టెక్నాలజీని వాడుతూ లూటీకి పాల్పడుతున్నారు.

తాజాగా ఎవరూ ఊహించని విధంగా ఫోన్లలో చొరబడుతున్నారు. ఏపీకే (అండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైళ్లను వాట్సాప్ ద్వారా పంపి, తద్వారా మొబైల్‌లో వ్యక్తిగత, బ్యాంకింగ్ వంటి సమాచారాన్ని తస్కరిస్తున్నారు. ఆపై ఖాతాల నుంచి డబ్బు కాజేస్తున్నారు. విషయం తెలియక చాలామంది ఈ ఫైళ్లపై క్లిక్ చేస్తున్నారు. ఫలితంగా ఫోన్ హ్యాకై నియంత్రణ మొత్తం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతోంది. ఈ మోసాలపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో వీటి బారిన పడుతున్నారు. ఈ మధ్యకాలంలో భద్రాద్రి కొత్తగూడెంజిల్లా తో పాటు భద్రాచలం పట్టణంలో ఈ తరహా నేరాలు అధికంగానే సమోదవుతున్నాయి.



కెనరా బ్యాంక్ రివార్డ్ పాయింట్స్ పేరుతో వాట్సాప్‌లో షేర్ అయిన ఏపీకే ఫైల్

రివార్డు పాయింట్లు, ఈకేవైసీ పేరుతో..

వినియోగదారుల ఫోన్లలో సైబర్ నేరగాళ్లు మాల్‌వేర్‌ను చొప్పించేందుకు ఏపీకే ఫైళ్లను రూపొందిస్తున్నారు. కొరియర్, సెమినార్ ఆహ్వానం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రివార్డ్ పాయింట్స్, కెనరా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈకేవైసీ అప్డేట్, ఫలానా గ్రూప్‌లో చేరేందుకు ఆహ్వానం.. తదితర లింక్‌లను పంపుతున్నారు. ఇలా పంపించిన ఏపీకే ఫైళ్లను క్లిక్ చేస్తే వివరాలు వస్తాయని నమ్మిస్తారు. ఇవి అత్యవసరం అని, తప్పనిసరి అని ఒత్తిడి తెచ్చి, డౌన్‌లోడ్ చేయిస్తారు. వీటిని ఇన్‌స్టాల్ చేసుకోవడం వల్ల ఆ ఫోన్ హ్యాక్ అవ్వడమే కాకుండా దాని నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్తుంది. మొబైల్లోని వ్యక్తిగత సమాచారం. పాస్వర్డ్, నంబర్లు, ఎస్ఎంఎస్‌లు, వంటివి అవతలి వ్యక్తులకు సులభంగా చేరతాయి. తద్వారా ఫోన్ నియంత్రణ పూర్తిగా హ్యాకర్ల చేతికి వెళ్తుంది. అదే ఫోన్‌లోని వాట్సాప్ నుంచి వివిధ గ్రూపుల వ్యక్తులకు కూడా ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేసుకోమని పంపిస్తారు. పొరపాటున వీటిని డౌన్లోడ్ చేస్తేఖాతాలు లూటీ కావడం ఖాయం.

అప్రమత్తంగా ఉండడమే మార్గం..



సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా ఉండాలంటే చాలా అప్రమత్తంగా ఉండాలి. ఏపీకే ఫైళ్లు ఓపెన్ చేయకూడదు. అపరిచిత వ్యక్తులు పంపే మెసేజ్‌కు రెస్పాండ్ కాకూడదు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతాలు, ఆధార్ నంబర్ చెప్పకూడదు. బ్యాంకు అధికారులు, పోలీసులమని చెప్పినా నమ్మకూడదు. సైబర్ మోసాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. కొత్త కొత్త రూపాల్లో సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని వాడుకుని ప్రజల సొమ్మును దోచేస్తున్నారు.

– సంజీవరావు, భద్రాచలం టౌన్ సీఐ

ప్రజల సంక్షేమమే ధ్యేయం

దమ్మపేట: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జారే, సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. పట్వారిగూడెం, పార్కలగండి, సుధాపల్లి, అంకంపాలెం, పెద్దగొల్లగూడెం, మందలపల్లి, వడ్లగూడెం, గట్టుగూడెం, ముష్టిబండ, దమ్మపేట తదితర గ్రామాల్లో 17 కల్యాణ లక్ష్మి, 14 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పర్యటనలో గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని, పలువురు అనారోగ్య బాధితులను పరామర్శించారు. అంతకుముందుగా గండుగులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు దీపావళి పండుగ కానుకగా చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ప్రభుత్వ సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జారే, కాంగ్రెస్ నాయకులు

సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన విగ్రహం వద్ద ఎమ్మెల్యే, భక్తులు

దమ్మపేట: ముష్టిబండ గ్రామ శివారులోని మల్లేశ్వరస్వామి గుట్టపై ఉన్న శ్రీరంగనాథస్వామి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన షిర్డీ సాయినాథుడి ఆలయంలో సాయిబాబా, దత్తాత్రేయుడి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య అతిథిగా శ్రీపరమాత్మనందగిరి స్వామి హాజరు కాగా ఆశ్రమ వ్యవస్థాపకుడు రంగనాథస్వామి, ఆశ్రమ నిర్వాహకురాలు కూకలకుంట శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. అ సందర్భంగా మండప పూజ, గోపూజ, హోమాలు, దత్తాత్రేయ, గణపతిల ప్రతిష్టాపన, పూర్ణాహుతి, వేదాశీర్వచనం తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిష్ఠ కార్యక్రమానికి వేలాదిగా హాజరైన భక్తులు, పూజా కార్యక్రమాలను కనులవిందుగా తిలకించి, బాబాను దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రతిష్టాపనకు హాజరై, బాబాను దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

మేలుకొలుపు యాత్ర ప్రారంభం



కుమురం భీం విగ్రహం ఎదుట నివాళులర్పిస్తున్న ఆదివాసీ జేఏసీ నాయకులు

గుండాల: మండలంలోని మమకన్ను గ్రామంలో కుమురం భీం వర్ధంతి సందర్భంగా సోమవారం తుడుందెబ్బ ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించి, ఆదివాసీ మేలుకొలుపు యాత్రను ప్రారంభించారు. ఈ యాత్రను ఉద్దేశించి తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్స్ ముక్తి రాజు, కోడెం వెంకటేశ్వర్లు, పొడెం రాంమూర్తిలు మాట్లాడుతూ.. మంత్రి సీతక్క ఆదివాసీల అభివృద్ధి కోసం లంబడీలను తొలగిస్తూ ఎస్టీల వర్గీకరణ కోసం ప్రత్యేక జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9 తెగల ఆదివాసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ మేలు కోలుపు యాత్ర నేటి నుంచి నెల రోజుల పాటు కొనసాగుతుందని ముగింపు బహిరంగ సదస్సును ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి మధు, తాటి రామారావు, పుల్సం భద్రం, గుమ్మడి రామ్ కుమార్, ముక్తి కోటేశ్వరరావు, కోడెం బాటయ్య, ఆరెం నవీన్, కోడెం చంటి పాల్గొన్నారు.

ఆ సొసైటీని రద్దు చేయాలి

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరావిగూడెం సొసైటీలోని రైజింగ్ కాంట్రాక్టర్‌తో సమ్మక్క-సారక్క సొసైటీలోని సభ్యులు కుమ్మక్కై, ఎలాంటి ఉపాధి కల్పించడం లేదని, అలాంటి సొసైటీని రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకోవాలని కోరుతూ ఐటీడీఏ పీఓ రాహుల్‌కు చిన్నరావిగూడెం గ్రామస్తులు సోమవారం భద్రాచలంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మణుగూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలో సొసైటీ సభ్యులుగా ఉన్నవారు రైజింగ్ కాంట్రాక్టర్ అయిన పీవీచారికి వత్తాసు పలుకుతూ.. తమ గ్రామం అభివృద్ధిని మరిచారన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ గ్రామంలో ఉన్న సొసైటీ ర్యాంప్‌లో ఎలాంటి ఉపాధి కల్పించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని, 2021–23 వరకు ర్యాంప్ నడిపి ఇసుక బిల్లుల గురించి అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సమ్మక్క–సారక్క సొసైటీగా ఉన్న కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ వేసేందుకు కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. పీవీచారిని చినరావిగూడెంలోకి రాకుండా మరో కాంట్రాక్టర్‌ని ఎన్నుకుంటామని, అవకాశం కల్పించాలని ఐటీడీఏ పీవోను కోరినట్లు తెలిపారు. సమావేశంలో తెల్లం కాంతమ్మ, తెల్లం రోసమ్మ, కోడి మంగమ్మ, మీడియం వెంకటరమణ, పాల్వంచ సత్తమ్మ, తెల్లం లక్ష్మి, సోందె నరసమ్మ, శ్యామల సమ్మక్క, కుంజా లక్ష్మి, తుర్రం రాధా, కుంజా గౌతమి, తుర్రం లక్ష్మి, శ్యామల, నాగమణి, కుంజ కాంతమ్మ, తుర్ర వెంకటమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నరావిగూడెం గ్రామస్తులు

బతుకమ్మ చీరల పంపిణీ

చండ్రుగొండ: మండలంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. మండలానికి ప్రభుత్వం మొత్తం 7వేల చీరలను సరఫరా చేసింది. పంచాయతీ వారిగా సెక్రటరీలు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఏకకాలంలో ప్రారంభించారు. డ్వాక్రాగ్రూప్ సభ్యులతోపాటు ఆదివాసీ, గిరిజన మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ బయ్యారపు అశోక్ తెలిపారు.

రహదారికి మరమ్మతులు



చిక్కుడుగుంట వద్ద గుంతలను చదును చేస్తున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

పినపాక: మణుగూరు సీఎస్పీ, చిక్కుడు గుంట వద్ద ప్రమాదకరంగా మారిన రహదారికి అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఇక్కడి రోడ్ల పరిస్థితిపై 'ప్రయాణం గుంతలమయం'అనే శీర్షిక సోమవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. స్పందించిన అధికారులు మంగళవారం తక్షణం మరమ్మతులు చేపట్టారు. గుంతలలో జీఎస్బీని నింపి చదును చేశారు. కానీ మరమ్మతులు కాకుండా పూర్తిస్థాయి నూతన రహదారి నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇసుక రీచ్‌లకు కందకాలు

బూర్గంపాడు: ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ శాఖ చర్యలు చేపట్టింది. తహసీల్దార్ ముజాహిద్ ఆదేశానుసారం సోమవారం గోదావరి ఇసుక రీచ్‌లకు కందకాలు తవ్వించారు. పాత గొమ్మూరు, సారపాక, మోతె, ఇరవెండి గ్రామాల సమీపంలోని గోదావరి ఇసుక రీచ్‌లకు రెవెన్యూ సిబ్బంది కందకాలు తవ్వించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ముజాహిద్ హెచ్చరించారు.

వర్షానికి కూలిన స్లాబు

దమ్మపేట: వర్షం ప్రభావానికి ఇందిరమ్మ ఇల్లు స్లాబు మొత్తం కూలిపోయిన ఘటన మండలంలోని మారప్పగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కొత్తూరు గ్రామంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. అదే గ్రామానికి చెందిన కాలవ వెంకమ్మ తన కుటుంబ సభ్యులతో కలసి ఇందిరమ్మ ఇంటిలో నివసిస్తోంది. ఆ ఇల్లు అప్పటికే శిథిలావస్థలో ఉన్న కారణంగా వర్షం తాకిడికి ఇల్లు కూలిపోతుందేమో అన్న భయంతో వెంకమ్మ, కుటుంబ సభ్యులతో కలసి బయటకు వచ్చేసింది. ఈ క్రమంలో వర్షానికి ఆ ఇంటి స్లాబు పూర్తిగా కూలిపోయింది. కుటుంబ సభ్యులు బయటకు రావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇల్లు కూలిపోవడంతో నిరాశ్రయురాలైన వెంకమ్మ.. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతోంది.

బియ్యం వితరణ

మణుగూరుటౌన్: ఓసీ–2 దుర్గా ఓబీ కంపెనీ ఆధ్వర్యంలో మణుగూరు బాలవెలుగు పాఠశాలకు 125 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలను ప్రాజెక్ట్ మెనేజర్ దండమూడి రాంబాబు చేతులమీదుగా సోమవారం నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో దుర్గా ఓసీ–2 కంపెనీ ప్రతినిధి బిపిన్, పీకేఓసీ రక్షణ అధికారి లింగబాబు, ఓబీ కంపెనీ ప్రతినిధులు సునీల్, హితేష్‌పోకర్, పాఠశాల నిర్వాహకులు జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది సుహాసిని దేవి, స్వాతి తదితరులు ఉన్నారు.

డైవర్షన్ రోడ్డు నిర్మించాలి

ములకలపల్లి: ములకలపల్లి శివారులోని పాములేరు వాగు నిర్మిస్తున్న వంతెనను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యామ్యాయంగా వాగుపై యుద్ధప్రాతిపదికన డైవర్షన్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ తాళ్లపాయ జీపీపరిధిలోని పలుగ్రామాల ప్రజలు రాస్తారోకో చేశారు, ములకలపల్లి ప్రధాన సెంటర్‌లో సుమారు 2 గంటల పాటు రాస్తారోకో చేసి, నిరసనగా తెలుపారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. నిరసనకు సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, బీఆర్‌ఎస్, టీడీపీ, జనసేన పార్టీలు మద్దతిచ్చాయి. నిరసన సమాచారం తెలుసుకున్న ఆర్‌ఐ బి.భద్రు ఘటనాస్థలికి చేరుకుని వారితో మాట్లాడారు. వాగుపై వెంటనే డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బీఆర్‌ఎస్ నాయకులు కోండ్రు సుందర్‌రావు, గడ్డం ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు ఊకే రవి, ఆదివాసీ లీగల్ అడ్వైజర్ పొడియం ప్రేమ్‌కుమార్, అఖిలపక్ష పార్టీల నాయకులు నరాటి రమూష్, ముదిగొండ రాంబాబు, పువ్వాల శ్రీను, మిరియాల శంకర్‌రావు, బిక్కుమళ్ల సుధాకర్, రాంబాబు, కుంజా రాంబాబు, వాడే నాగరాజు, కుంజా కృష్ణ, కారం రాంబాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

కేసులు నమోదు..

డైవర్షన్ రోడ్డు నిర్మించాలని కోరుతూ తాళ్లపాయ జీపీలోని పలుగ్రామాల ప్రజలు ములకలపల్లిలో పాల్వంచ-మందలపల్లి రహదారిపై రాస్తారోకో చేయగా.. వారిలో 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపారు. ఎటువంటి ముందస్తు అనుమతులులేకుండా రహదారికి అడ్డుగా నిలిచి, రాకపోకలకు అంతరాయం కలిగించడంపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాస్తారోకోలో పాల్గొన్న పలుగ్రామాలు, వివిధ పార్టీలకు చెందిన 11 మందిపై కేసు నమెదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మునగ సాగుతో లాభాలు



పంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రామకృష్ణ

పినపాక: మునగ సాగుతో రైతులకు దిగుబడితో పాటు అధిక లాభాలు వస్తాయని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతులతో మునగ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. వరి, మిరప వంటి పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సాధించాలన్నారు. ప్రభుత్వం మునగ సాగుకు ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. రైతుల అడిగిన సమస్యలను వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి వారి సమస్యలను నివత్తి చేశారు. మునగ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అనంతరం తోగూడెం, ఈ బయ్యారం పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

మసీదు పునఃనిర్మాణ పనులు ప్రారంభం

అశ్వారావుపేటరూరల్: ఏళ్ల నాటి పాత మసీదును తొలగించి, అదే ప్రదేశంలో నూతన మసీదు నిర్మించే పనులను సోమవారం ప్రారంభించారు. అశ్వారావుపేటలోని దాదాపు 50 ఏళ్ల నాటి మసీదు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతున్న నేపథ్యంలో దానిని పూర్తిగా తొలగించారు. ఆ స్థానంలో కొత్తగా మసీదు నిర్మించే పనులను ముస్లిం సదర్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.వలీపాషా, ఎస్‌కె.నజీర్‌తోపాటు కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో నిర్మాణ పనులు మొదలు పెట్టారు. కమిటీ బాధ్యులు మాట్లాడుతూ.. నూతన మసీదు నిర్మాణాన్ని వచ్చే రంజాన్ పండుగ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా ముస్లిం కమిటీ ఇన్‌చార్జ్ మౌలాన సయ్యద్‌సాబ్, ఉస్మాన్ హాఫిజ్, స్థానికులు ఎండి.ఉస్మాన్, ఫైజుద్దీన్, ఎస్‌కె.అలీమ్, ఎస్‌కె.సర్దార్, పఠాన్ జలాల్, ఎస్‌కె.బాజీ, ఎస్‌కె.షౌకత్, ఎస్‌కె.రెహమత్, ఎస్‌కె.రఫీ, ఎండి.ఖాసీం, అజీమ్ పాల్గొన్నారు.



మసీదు పునఃనిర్మాణ పనులు ప్రారంభించిన ముస్లిం కమిటీ సభ్యులు, పెద్దలు

'ఎంపిక కమిటీలతో ఘర్షణలు'

చర్ల: సంక్షేమ పథకాలకు లబ్ధిరులను ఎంపిక చేసేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేసే కమిటీల వల్ల గ్రామాల్లో ఘర్షణలు చోటుచేసుకునే అవకాశం ఉందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ తడికల శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం చర్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ తరహా కమిటీల ఎంపిక చేసే విధానాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పథకాలను అమలు చేసేందుకు నిబంధనలు ఏర్పాటు చేయాలే తప్పా ఇలా గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన అన్నారు.

భరోసా ఆలస్యంపై బీఆర్ఎస్ నిరసన

ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నప్పటికీ రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదు జమ కాకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు సోమవారం నిరసనలు చేపట్టారు. మండలాల్లోని పార్టీ నాయకత్వంలో రాస్తారోకోలు చేపడుతూ.. ఎన్నికల వాగ్దానాలను మరిచారని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును విమర్శించారు.

బూర్గంపాడు: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయ ఇన్‌చార్జ్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు జక్కం సుబ్రహ్మణ్యం, సాధిక్‌పాషా, భూపెల్లి నర్సింహారావు, వలదాసు సాలయ్య, కొనకంచి శ్రీనివాస్, మేడగం శ్రీనివాసరెడ్డి, కేవీ రమణ, కర్రి నాగేశ్వరరావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కోట జయరాజ్,సానికొమ్ము రామచంద్రారెడ్డి, పంగి సురేష్, భూక్యా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: బీఆర్ఎస్, పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీనగరం గ్రామ ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా చేపట్టారు. కార్యక్రమలో పార్టీ డివిజన్ నాయకుడు మానే రామకృష్ణ, జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, నాయకులు జాని పాషా, తునికి కామేశ్వరరావు, అపక వీర్రాజు, దామెర్ల శ్రీనివాస్, జోగ వెంకట రమణ, మోతుకురి శ్రీకాంత్, అల్లాడి వెంకటేష్, జిలకర గంగరాజు, ఖాదర్ పాషా, జంజూరి జయసింహ, భూక్యా చందు, కాటిబోయిన వెంకటేశ్వరావు, సోడి కొండయ్య, రావుల పల్లి పృధ్వి, సాగి వర్మ, గోసంగి కిరణ్, లంకా శివ పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: బీఆర్ఎస్ భద్రాచలం నాయకులు ప్లకార్డులు చేతబట్టి స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. నాయకులు ఆకోజు సునీల్ కుమార్, పడిసిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బిరబోయిన వెంకట నరసమ్మ, అయినాల రామకృష్ణ, కోలా రాజు పాల్గొన్నారు.

కరకగూడెం: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేపట్టారు. మాజీ సర్పంచ్‌లు ఊకే రామనాథం, కొమరం విశ్వనాథం, పోలెబోయన వెంకటేశ్వర్లు, మలకం వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ప్రశాంత్, చిరంజీవి, రంజిత్, కనకయ్య, ఎల్లగౌడ్, కృష్ణరావు, ముకుందా, సీతయ్య, వెంకన్న, లెనిన్, శ్రీను, సతీష్, రామారావు,నాగేష్, నరేష్, బిక్షపతి, లాలయ్య, పి.సతీష్, రవి, రాంమూర్తి, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి తహసీల్ వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ స్వర్ణలతకు వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడి అమరేందర్, మర్రి మల్లారెడ్డి, కంచుగట్ల వీరభద్రం, ఈదర సత్యనారాయణ, కొల్లు మల్లారెడ్డి, ఎన్నా అశోక్‌కుమార్, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, నక్కనబోయిన పాపారావు, గద్దల రామకృష్ణ, సుధీర్, చందూలాల్, సత్యనారాయణరెడ్డి, వెంకటరామయ్య, రాఘవులు పాల్గొన్నారు.



దుమ్ముగూడెం: లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



బూర్గంపాడు: తహసీల్ వద్ద ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు